తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

28 ఏప్రిల్ 2025

సంపుటి : 2

సంచిక : 291

పేజీలు : 12

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఉగ్రవాదులకు, కుట్రదారులకు

# అత్యంత కఠిన శిక్ష



- పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజల రక్తం మరుగుతోంది
- బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది
- కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు
- తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ
- యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్
- అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27(**తరంగాలు**)పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ

మిగతా 2లో

# అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే

- కేసీఆర్ వెంటే తెలంగాణ..
- ఎల్కతుర్తిలో ఎటుచూసినా జనమే
- భారీగా తరలివచ్చిన రైతులు
- మహాసభలో అధికంగా మహిళలే
- రజతోత్సవంలో యువత సందడి



# ఐపీఓ మదుపరులకు భారీ లాభాలు

- పిఎస్ యూ షేర్లు కురిపించెన్ సిరులు
- మజ్‌గాన్ డాక్ ఐపీఓలో బంపర్ రాబడులు




# విధ్వంసం నుంచి వికాసం వైపు రాజధాని ప్రయాణం



- కుట్రలతో ప్రజా రాజధాని స్వప్నాన్ని చెరిపేయలేరు
- మే 2 రాష్ట్ర చరిత్రలోనే గొప్ప మలుపు కానుంది
- అమరావతి సంపద సృష్టి కేంద్రంగా మారుతుంది
- అన్ని వర్గాలకూ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది
- 'నా రాజధాని అమరావతి' అని ప్రతి పౌరుడూ చెప్పుకోవాలి: సీఎం చంద్రబాబు
- ప్రధాని సభ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి, ఏప్రిల్ 27 (**తరంగాలు**)

నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు రాజధాని ప్రయాణం సాగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభ కార్యక్రమంపై చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. బహిరంగ సభ, భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గత

మిగతా 2లో

# దీనికి కారణమెవరు? ఈ దుర్మార్గులు కాదా?



- ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసింద్రు..
- గింత మోసం చేస్తరనుకోలే.
- ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనకకు పోతున్నది
- వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా?
- రజతోత్సవ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27(**తరంగాలు**)

ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసింద్రు.. నా కండ్ల ముందే ఇట్లయితదని అనుకోలే' అని కేసీఆర్ వాపోయారు. ఎల్కతుర్తి సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన తెలంగాణను ఇప్పుడు 14, 15వ స్థానంలోకి పడేశారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇయ్యాల చాలా బాధ కలుగుతున్నది. చాలా దుఃఖం కలుగుతున్నది. ఇంకా ముందుకు పోవాల్సిన తెలంగాణ వెన్కకు పోతున్నది. దీనికి కారణం ఎవరు..? ఈ దుర్మార్గులు కాదా? వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా?' అని ప్రశ్నించారు. 'ఒక చిన్న మాట.. కేసీఆర్ కిట్ పథకం పెట్టినం.. ఇది లక్షాధికారుల కోసం పెట్టినమా? కోటీశ్వరుల కోసం పెట్టినమా?

- మిగతా 2లో పేజిలో

# ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష

(మొదటి పేజీ (తరువాయి)



ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్ముకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు.'ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో.. దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

### యుద్ధానికి సిద్ధం.. కాల్పులు.. కూల్చివేతలు..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ 'అణు'బీరాలు పలుకుతున్న వేళ.. భారత నౌకాదళం అరేబియా సంద్రంలో మన యుద్ధనౌకల సన్నద్ధతను మరోసారి పరీక్షించుకుంది. యుద్ధనౌకల నుంచి.. పలు నౌకా విధ్వంసక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించింది. సముద్ర జలాల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాగైనా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నామంటూ నౌకాదళం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఐక్యతలోనే బలం ఉందని మరో పోస్టులో పేర్కొంది. భారత సైన్యం కూడా.. "ఎల్లప్పుడూ సిద్ధం, నిరంతరం అప్రమత్తం" అంటూ ఒక పోస్టు చేసింది. మరోవైపు.. కశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం తనిఖీలు, ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గడిచిన ఆరు రోజుల్లో మన భద్రతా దళాలు 10 మంది ఉగ్రవాదుల ఇళ్లను కూల్చిపారేశాయి. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను సమూలంగా నాశనం చేసేందుకే ఈ సోదాలు, కూల్చివేతలను కొనసాగిస్తున్నట్టు పోలీసు శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇక.. నియంత్రణ రేఖ వద్ద పాక్ కవ్వింపు కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. వాటికి మన సైన్యం దీటుగా బదులిస్తోంది.

# కండ్ల ముందే ఇట్లయితదనుకోలే!

ఎవరి కోసం పెట్టినం? గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసం పెట్టినం.. ఆడ పిల్లను కంటే 13 వేలు, మగ పిల్లవాన్ని కంటే 12 వేలు ఇచ్చినం.అమ్మ ఒడి వాహనాలు పెట్టి వాళ్లను దవాఖానకు తీసుకెళ్లి ఉచితంగా ప్రసవాలు చేయించి వాళ్లకు మందులిచ్చి జాగ్రత్తగా ఇంటికాడ దింపినం. ఇది బంద్ చేస్తరా ఎవరైనా?. ఎందుకు బంద్ చెయ్యాలె? ముఖ్యమంత్రులుగా పని చేసేవాళ్లకు గాంభీర్యం ఉండాలె.. ధైర్యం ఉండాలె.. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆయన ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చిండ్రు. నేను సీఎం అయిన తర్వాత ఈ పథకం ఎలా ఉన్నదని అధికారులను అడిగిన. సార్..ఈ పథకం మంచిగున్నది.. ప్రజలకు ఉపయోగపడుతున్నదని చెప్పిండ్రు. నేను కూడా ఆ పథకాన్ని అట్లనే ఉంచండి.. మార్చకండని ఆదేశించిన. అసెంబ్లీలో కూడా ఆరోగ్యశ్రీ మా పథకం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.. దాని పేరు కూడా మార్చలేదని చెప్పినం. కానీ ఇప్పుడు వీళ్లు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తం.. కేసీఆర్ ముచ్చట లేకుండా చేస్తమంటున్నరు. చేస్తరా?

నాడు బుల్డోజర్లు చెరువుల్లో పూడిక తీస్తే.. నేడు పేదల ఇండ్లు కూలగొడుతున్నయిప్రభుత్వ జాగల్లో గుడిసెలు వేసుకున్న లక్షలాది మంది పేదలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్, వరంగల్‌తో పాటు అనేక ప్రాంతాల్లోఇండ్ల పట్టాలిచ్చినం. బుల్డోజర్లు, జేసీబీలు పెట్టి మేం చెరువుల్లో పూడికలు తీస్తే.. వీళ్లే మో హైడ్రా అని పేదల ఇండ్లు కూడలగొడుతున్నరు. ఇవన్నీ చూసి మౌనంగా ఉందామా? ఏం చేద్దాం? ఆలోచించాల్సిన సమయం వచ్చింది.ఏ భూములు అమ్మాలో ఏవి అమ్మొద్దో విచక్షణ ఉండొద్దా?మాట్లాడితే బీఆర్‌ఎస్‌పై బద్నాం పెడ్తున్నరు. వశమైతలేదని భూములను అమ్మకానికి పెడుతున్నరు. అత్యవసరమైతే కొన్ని అమ్మొచ్చు! ప్రజలకు అవసరం లేని భూములను, విలువ వచ్చేది ఉంటే ప్రజల పనుల కోసం కొన్ని అమ్మొచ్చు! కానీ ఏది అమ్మాలో ఏది అమ్మొద్దో విచక్షణ ఉండాలె కదా? యూనివర్సిటీలను అమ్ముతరా? ఇయ్యాల హెచ్‌సీయూను అమ్ముతున్నరు. విలువైన భూములున్నయని రేపు ఓయూను అమ్ముతరు. ఇలా ఖతం పట్టుకుంట పోతే ఏమైనా మిగులుతదా? ఇది పద్ధతా? ప్రభుత్వం నడిపించే విధానమా? వీళ్లు ఏ విధంగా గోల్‌మాల్ చేస్తున్నరో అందరూ గమనించాలె. నేను యాదగిరి గుట్టకు పోతే ట్రిప్పుకు ఎకరానికి పది లక్షల విలువ పెరుగుతుండె.. మరియ్యాల ఏమైతున్నది? ఏం జరుగుతున్నదో ఆలోచన చెయ్యాలె!

### గౌరవెల్లి, పాలమూరు ఎందుకు పెండింగ్?

సభకు వచ్చేటప్పుడు హుస్నాబాద్‌లో చూసిన. నాడు హరీశ్‌రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలను మెప్పించి ఒప్పించి భూములు తీసుకొని గౌరవెల్లి ప్రాజెక్టు కట్టినం. ఈ ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది. కానీ ఏడాదిన్నరగా అందులో తట్టెడు మన్ను తీస్తున్నరా?. పాలమూరు పథకం 80 శాతం పూర్తయింది. ఎందుకు దాన్ని పెండింగ్‌లో పెడుతున్నరు? ఎందుకు పూర్తి చేస్తలేరు?

### ఆర్థిక మంత్రీ.. నీకెందుకయ్యా అంత బాధ?

ఇగ ఈ అందానికి ఏం మాట్లాడుతరు? కేసీఆర్ నువ్వు రా అసెంబ్లీకి అంటున్నరు. ఎందుకు నీ కాయగోకుడు ముచ్చట్లు ఇనడానికా? పిల్లలు (కేటీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి) అడిగితేనే మీరు జవాబు చెప్తలేరు. 20 శాతం కమీషన్ తీసుకుంటున్నరని కేటీఆర్ మాట్లాడితే.. ఆ ఆర్థిక మంత్రి లేచి బుజాలు తడుముకుంటున్నడు. నీకెందుకయ్యా బాధ. నువ్వు తీసుకుంటెనే నీకు బాధ ఉండాలె.. లేచి పెద్ద లొల్లి పెడుతున్నడు. ఇది నేను చెప్పింది కాదు.. ఆర్థిక మంత్రి ఆఫీసు ముందట కాంట్రాక్టర్లే ధర్నా చేసిండ్రు. 20, 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నరని ఆందోళన చేసిండ్రు' అని కేసీఆర్ చెప్పారు.%శ్రీ% ప్రభుత్వాన్ని మేం పడగొట్టం..

### ప్రజలే మీ ఈపులు సాప్‌చేస్తరు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారనే ఆరోపణలను కేసీఆర్ తోసిపుచ్చుతూ 'నేనింకో ముఖ్యమైన మాట చెప్పాలె. ప్రభాకర్‌రెడ్డి అని మా దుబ్బాక ఎమ్మెల్యే ఉన్నడు. ఆయనతో ఎవరో హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. అన్నా ఇంకా మూడేండ్లు భరించాలానే ఈ గవర్నమెంటును అని మాట్లాడిండు. ఆయన ఆ మాటను విలేకరులకు చెప్పిండు. దాన్ని పట్టుకొని అగో చూసిన్రా మా గవర్నమెంటును పడగొడతరట! అని అంటున్నరు. అరె మేమెందుకు పడగొడతంరబై! మాకేమన్న కాళ్లుచేతులు గులగుల పెట్టినయా? మేమా కిరికిరి పనిచెయ్యం. మీరే ఉండాలె. ఓట్లు తీసుకున్నరు. సక్కగ పనిచెయ్యకపోతే మీ ఈపులు ప్రజలే సాప్ చేస్తరు. మేం మీ గవర్నమెంటును పడగొట్టం. ఎందుకంటే మీ సంగతేందో మా సంగతేందో ప్రజలకు పూర్తిగా అర్థం కావాలె' అని కేసీఆర్ చెప్పారు. ముఖ్యమంత్రులుగా పని చేసేవాళ్లకు గాంభీర్యం ఉండాలె.. ధైర్యం ఉండాలె.. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చిండ్రు.

## అన్ని వర్గాలు బీఆర్‌ఎస్ వైపే

వరంగల్, ఏప్రిల్ 27 : అన్నదాతలు, మహిళలు, యువత, విద్యార్థులుఇలా వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు తరలివచ్చారు. సైకిల్, ఎండ్లబండి, మోటరు సైకిల్, ఆటో, కారు, టాటాఎస్, వ్యాను, బసువాహనం ఏదైనా, అన్నీ ఎల్కతుర్తికే చేరాయి. అనుకున్నట్టుగానే ఎవరికి వారుగా బయలుదేరి మహాసభలో కలుసుకున్నారు. ఇంటి పెద్దాయన, ఇల్లాలు, ఉద్యోగం చేసే కొడుకు, చదువుకునే బిడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచిగా నిలిపిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం వినేందుకు అందరూ ఎల్కతుర్తికి చేరారు. ప్రజలు, బీఆర్‌ఎస్ నాయకులు, శ్రేణులు, తెలంగాణవాదులు, కేసీఆర్ అభిమానులు లక్షలాదిగా తరలి వచ్చిన జనంతో ఎల్కతుర్తి కిటకిటలాడింది.


%అన్నదాతల దారి

బీఆర్‌ఎస్ మహాసభకు ఊరూరా అన్నదాతలు తరలివచ్చారు. సభలో రైతులే ఎక్కువ మంది కనిపించారు. ప్రతి పల్లె నుంచి రైతులు ఉత్సాహంగా సభకు వచ్చారు. బీఆర్‌ఎస్ మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడింది. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో సాగు బాగైంది. 16 నెలలుగా కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఆగమవుతున్నారు. బీఆర్‌ఎస్‌తోనే భరోసా ఉంటుందని అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారు. కేసీఆర్ హయాంలో సాగునీరు, కరెంటు, పంటలకు ధర ఉన్నదని గుర్తుచేసుకున్నరు. కేసీఆర్ ప్రసంగంతో వ్యవసాయంపై ధీమా పెరిగిందని చెప్పుకున్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు ఎవుసం బాగుండె. ఇప్పుడు నీళు వస్తలేవు. పంటలు పండలే. బోనస్ లేదు, ధర లేదు. మళ్ల కేసీఆర్ వస్తనే రైతులు మంచిగుంటరు' అని కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సత్యనారాయణ చెప్పారు.

## ఐపీఓ మదుపరులకు భారీ లాభాలు

న్యూఢిల్లీ: పబ్లిక్ ఇష్యూకి (ఐపీఓ) వచ్చిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు చరిత్ర తిరగ రాస్తున్నాయి. ఈ కంపెనీల ఐపీఓలు, ప్రైవేటు కంపెనీల ఐపీఓలను మించి మదుపరులకు లాభాలు పంచాయి. 2017 మే నుంచి ఇప్పటి వరకు ఐపీఓకి వచ్చిన 18 సీపీఎసయూల్లో మూడు బీమా కంపెనీల ఐపీఓలు తప్ప, మిగతా 15 సీపీఎసయూల ఐపీఓలు మదుపరులకు బంపర్ లాభాలు పంచాయి. 2020 అక్టోబరులో ఐపీఓకు వచ్చిన మజ్‌గాన్ డాక్ షిప్‌బిల్డర్స్ ఐపీఓలో ఇన్వెస్ట్ చేసిన వారైతే ఇప్పటి వరకు 37 రెట్ల లాభాలు కళ్ల జూశారు. రైల్ వికాస్ నిగం లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్), గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్‌ఎసఈఎల్), ఐఆర్‌సీటీసీ ఐపీఓలూ మదుపరులకు వెయ్యి శాతానికిపైగా లాభాలు పంచాయి.అగ్రస్థానంలో మజగాన్ డాక్: రూ.145 ధరతో జారీ అయిన మజ్‌గాన్ డాక్ షిప్‌బిల్డర్స్ షేర్లు ఈ నెల 25న బీఎసఈలో రూ.2,640.75 వద్ద ముగిశాయి. రూ.10 ముఖ విలువతో జారీ చేసిన ఈ షేర్లను కంపెనీ గత ఏడాది డిసెంబరులో రూ.5 ముఖ విలువ ఉండే రెండు షేర్లుగా విభజించింది. ఐపీఓ సమయంలో ఉన్న రూ.10 ముఖ విలువనే పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతం మజగాన్ డాక్ షేర్ల ?ధర రూ.5,281.5. అంటే ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తు తం ఈ షేర్లు ఒక్కోటి రూ.5,136.5 లాభంతో ట్రేడవుతున్నాయి.

## 22 గంటలు ట్రెక్కింగ్ చేసి.. కోకెర్నాగ్ అడవుల నుంచి పహల్గాంకు ముష్కరులు!



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ముష్కరులు పహల్గాం చేరుకు నేందుకు దాదాపు 22 గంటలపాటు ట్రెక్కింగ్ చేసినట్టు దర్యాప్తులో తేలిందని అధికార వర్గాలు వెల్లడించాయి. తమ ప్రణాళికను అమలు చేసేందుకు ఉగ్రవాదులు కష్టతరమైన కొకెర్నాగ్ అడవుల గుండా బైసరన్ లోయకు కాలినడకన చేరుకున్నట్టు తెలిసింది. ఈ దాడిలో ముగ్గురు పాక్ టెర్రరిస్టులు, ఒక స్థానిక ఉగ్రవాది (ఆదిల్ థోకర్) పాల్గొన్నారని భద్రతా వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులు ఏకే-47, ఎం2 అసాల్ట్ రైఫిల్స్‌తో పర్యాటకులను కాల్చి చంపారని ఘటనా స్థలిలో దొరికిన తూటాల ఆధారంగా నిర్ధారించారు. ఇద్దరు ఉగ్రవాదులు దుకాణాల వెనుక నుంచి కల్మా పఠించాలని పర్యాటకులను ఆదేశించి.. పఠించని వారిని కాల్చి చంపారు. మరో ఇద్దరు టెర్రరిస్టులు జిప్‌లైన్ వద్ద నిలబడి టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. దాడి చేశాక ఒక పర్యాటకుడు, ఒక స్థానికుడి మొబైల్ ఫోన్లను ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్నారు.


# విధ్వంసం నుంచి వికాసం వైపు రాజధాని ప్రయాణం

ప్రభుత్వం అమరావతిని దెబ్బతీయాలని అనేక కుట్రలు, దాడులు చేసిందని.. అయితే అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజల అభిలాష మేరకు ప్రారంభమైన అమరావతి అనేక సవాళ్లను, కష్టాలను ఎదుర్కొని నిలబడిందని అన్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పనులు మళ్లీ ప్రారంభమవుతున్నాయని, ఆ రోజు రాష్ట్ర చరిత్రలో గొప్ప మలుపు కానుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 10 నెలల్లో గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన అన్ని సవాళ్లను పరిష్కరించి, నిలిచిపోయిన రాజధాని పనులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నామని తెలిపారు. అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష, సెంటిమెంట్ అని.. దీన్ని ఎవరూ దెబ్బతీయలేరని సీఎం అన్నారు. అమరావతి సంపద సృష్టి కేంద్రంగా.. అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాంతంగా మారుతుందన్నారు. కుట్రలకు, కుతంత్రాలకు ప్రజారాజధాని బలికాబోదని, ఆంధ్రుల రాజధాని స్వప్నాన్ని ఎవరూ చెరిపివేయలేరని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయాన్ని దేశమంతా గుర్తించేలా రాజధాని పనులను స్వయంగా ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా.. వేడుకగా నిర్వహించాలని, రాష్ట్రంలో ప్రతి పౌరుడు 'నాది ఆంధ్రప్రదేశ్.. నా రాజధాని అమరావతి' అని చెప్పుకొనేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రధాని కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారని, మొన్న జరిగిన ఢిల్లీ భేటీలో పలు సూచనలు చేశారని సీఎం పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు ప్రధాని సభ ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని, ఎండల తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుంచి సభకు వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందించాలని సీఎం సూచించారు. భద్రతాపరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా రాజధాని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందని, వారంతా సభకు రావాలని భావిస్తారని, వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, డీజీపీ హరీషకుమార్ గుప్తా, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి జూలై 15 వరకు వీఐపీ సిఫారసు బ్రేక్ దర్శనాల రద్దు

తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో, మే 1 నుండి జూలై 15 వరకు వీఐపీ సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. మార్పులతో, ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులు మాత్రమే బ్రేక్ దర్శనాలు పొందుతారు
%ఋణ%: 1 నుంచి జూలై 15 వరకు వీఐపీ సిఫారసు బ్రేక్ దర్శనాల రద్దు



బ్రేక్ దర్శనాల సమయంలోనూ మార్పులుతిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో మే నెల 1 నుంచి జూలై 15వ తేదీ వరకు సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్టు టీటీడీ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఇక, వీఐపీ బ్రేక్ దర్శన సమయం మార్పు కూడా మే 1వ తేదీ నుంచి అమలుచేయనున్నారు. ప్రస్తుతం వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 8 గంటల నుంచి మొదలవుతున్న విషయం తెలిసిందే. అయితే గతంలో మాదిరిగా మొదటి గంట తర్వాత ఉదయం 6 గంటలకు బ్రేక్ ద ర్శ నా ద ల న ప్ర యో గా త్మ క ం గా ప్రారంభించనున్నారు.

# జల్లి గ్రామానికి చెందిన బోళ్ల రచనను ఘనంగా సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## అభినందించిన జల్లి గ్రామస్తులు.



చెన్నారావుపేట ఏప్రిల్ 27 (తరంగాలు)చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన బోళ్ల రజితరవీందర్ ల కుమార్తె బోళ్ల రచనవరంగల్ జిల్లా ఉర్సు గుట్టలోని ఎం జె పి కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసి లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి అత్యున్నత మైనప్రతిభను కనపరిచినందుకుగాను శనివారం నాడు హైదరాబాదులోని టూరిజం ప్లాజా లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రచననుఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థినికి పదివేల రూపాయల చెక్కును మరియు సర్టిఫికెట్ ను అందించారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన బోళ్ల రచన అత్యున్నతమైన మార్కులు సాధించి మంత్రి చేతుల మీదుగా సన్మానం పొంది పదివేల రూపాయల చెక్కును పొందినందుకుగానుగ్రామ స్తులందరూఅభినందించారు.ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉర్సు గుట్టలోని ఎం జె పి కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి మరియు లెక్చరర్లుపాల్గొనిఅభినందించారు.

# పదేండ్లు అధికార దుర్వియోగంతో కూడబెట్టుకున్న డబ్బుతోనే సభ

## యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు వట్టె.భరత్ కుమార్ రెడ్డి



చెన్నారావుపేట ఏప్రిల్ 27 (తరంగాలు) చెన్నారావుపేట: టి.ఆర్.ఎస్/బి.ఆర్.ఎస్. సభ కేవలం మా పార్టీ కూడా ఉంది అని చెప్పుకోవడానికే గతపదేండ్లుపరిపాలన ముసుగులో .కెసిఆర్ దొరపాలన సాగించి కాళేశ్వరం దళిత బంధు. రైతుబంధు. పేరుతో దోచుకున్న లక్ష కోట్లతో రజతోత్సవ సభ నిర్వహించారన్నారు. 2001 ఏప్రిల్. 27నజలదృశ్యంవేదికగాస్థాపించిన పార్టీని,పార్టీసిద్ధాంతాలనుతుంగలో తొక్కి ఉద్యమ సమయం నుండి పార్టీని అంటుంబట్టుకోని ఉన్న ఉద్యమనాయకులను, ఉద్యమకా రులను అధికారంలోకి వచ్చాక కెసిఆర్ విస్మరించారన్నారు, ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక బి.ఆర్.ఎస్ .నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు కేవలం స్థానిక ఎన్నికల్లో మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకే కెసిఆర్ సభ నిర్వహించారున్నారు, ఇలాంటి సభలు వంద పెట్టుకున్నా తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉన్నారన్నారు

# తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో 17వ వార్షికోత్సవ వేడుకలు

## ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరుపుతాం కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వేలు



వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 27,(తరంగాలు)ఆదివారం రోజు హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడీలో తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ తాళ్ల మల్లేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ వరం,రాము హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ ఆర్ డాక్టర్ వేలు మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుపుకుంటామని అన్నారు.ఈ వార్షికోత్సవానికి తెలంగాణ ఫోక్ సింగర్స్ ని పిలిచామని తమ కళాశాల లో ప్లేస్మెంట్స్ జరిపామని అన్నారు.అదేవిధంగా వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాలేజీలో ప్రతి ఒక్క విద్యార్థి పట్ల విలువలతో కూడుకున్నటువంటి విద్యను నేర్పిస్తూ ఉంటామని ప్రతిరోజు పిల్లలని పర్యవేక్షిస్తామని వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి మా సాయిశక్తుల కాలేజీ యజమాన్యం ముందుంటుందని అన్నారు. అదేవిధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ శిల్పా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. ఈ సారి తెలంగాణ ఫోక్ సింగర్స్ వరం,రాము లను ముఖ్య అతిథులుగా పిలవడం కూడా విద్యార్థులు అంతా చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు తన సేవలు కాలేజీ యజమాన్యానికి విద్యార్థుల ఎదుగుదలలో తాను తోడుంటానని అన్నారు.

# “జై బాపు, జై భీమ్,జై సంవిధాన్” తోనే దేశ అభివృద్ధి సాధ్యం

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

## రాజ్యాంగ పరిరక్షణతోనే సబ్బండ వర్గాలకు న్యాయం

## అల్లం నాగేశ్వరరావు








కేసముద్రం, ఏప్రిల్ 27, (తరంగాలు)ఆదివారం కేసముద్రం మండలం పరిధిలో కాట్రపల్లి గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ మరియు ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్లే యాకాబ్రాం ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్” పాదయాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.ఈ సందర్భంగా సంజీవ రెడ్డి,నాగేశ్వర్ రావు మాట్లాడుతూ దేశ ప్రజలకు సమానహక్కులు సమన్యాయం కల్పించాల్సిన కేంద్రపాలకులు, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాల రాస్తున్నారన్నారు.ఇలాంటి తరుణంలోనే రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందన్నారు.రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అన్నారు.కుల,మత, ప్రాంత,లింగ,ధనిక,పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ని అవమానపర చడం చాలా బాధాకరం అన్నారు.బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీ స్తూ,ప్ర జాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్,మాజీ పీఏసి స్ చైర్మన్ బండారు వెంకన్న, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పాల్వాయి వెంకట్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి సునీత,మాజీ సర్పంచ్ జల్లే సుమలత,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్,మాజీ ఉప్పసర్పంచ్ వెంకన్న, కనుకుల రాంబాబు,తరాల సుధాకర్, బోడ విక్కి,శగంటి యాదగిరి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

## జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.



ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కేసముద్రం మండల అధ్యక్షులుగా గుడెల్లి రాజు




కేసముద్రం, ఏప్రిల్ 27, (తరంగాలు) ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం లో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం సంఘం సమావేశం నిర్వహించడమైనది.ఈ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడులను మార్చి కార్మికులకు ఉరితాల్లుగా మారే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మిక సంఘాలను విచ్చినం చేయడానికి పూనుకుందని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారు లకు అనుకూలంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉదృతం చేసి కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే లో కార్మికులందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగ గుడెల్లి రాజు ప్రధాన కార్యదర్శిగా జల్లంపల్లి సుధాకర్ కార్యదర్శిగా జల్లంపల్లి శ్రీను (చోటు) ఉపాధ్యక్షులుగా గుండె యాకన్న కోశాధికారిగా పట్ల సురేష్ సహాయ కార్యదర్శులుగ గుండె రామచంద్రు మిట్ట కడుపుల జీవన్ జెల్లంపల్లి సాయిబాబా మరియు ముఖ్య సలహాదారులుగా జెల్లంపల్లి శ్రీనును మరియు కమిటీ సభ్యులుగా జెల్లంపల్లి బిక్షపతి జెల్లంపల్లి మనోజ్ కొంగరి అర్జున్ జెల్లంపల్లి నాగరాజు జెల్లంపల్లి లక్ష్మణ్ జల్లంపల్లి నాగరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ముస్లిం షాది ఖానా మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్

## ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ రఫీ

## కోశాధికారిగా ఎండి తాజుద్దీన్







కేసముద్రం, ఏప్రిల్ 27, (తరంగాలు)ఆదివారం కేసముద్రం మండల ముస్లిం సోదరులు అందరు మమేకమై ఉర్దూ ఘర్ మరియు మండల షాది ఖాన కమిటీని ఆదివారం స్థానిక సమత స్కూల్ ఉప్పరపల్లి రోడ్ నందు సమావేశమై మండల కమిటీ ఎన్ను కున్నారు... ఇట్టి మండల కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్కే అమీర్ (విలేజ్),షేక్ జలాల్ శరీఫ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జలీల్ (అమీనపురం),సయ్యద్ నాగుల్ మీరా(పెనుగొండ),ఆటో జానీ (అర్పణపల్లి),ఎండి అమీర్(ఉప్పారపల్లి),.. ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ రఫీ (మాజీ ఉప సర్పంచ్),ఎండి మెయిన్, (అమీనపురం)సహాయ కార్యదర్శులుగా ఎండి బాషా (కల్వల),ఎండీ షాజహాన్, (కోరుకొండపల్లి),చాంద్ పాషా (అర్పణపల్లి),ఎండీ నురోద్దీన్, కోశాధికారి గా ఎండి తాజుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా,ఎండి నజీర్,ఎండి జకీర్,షేక్ నజీర్( మాజీ కో ఆప్షన్ సభ్యులు) యాకూబ్, డిష్,ఎండి రఫీ,మొహమ్మద్ షబ్బీర్ (బ్యాటరీ),సయ్యద్ నాగుల్ మీరా, షేక్ సలీం,మొహమ్మద్ అంకుష్ (రంగాపు రం),మొహ మ్మద్ బాషా,డాక్టర్ తాజుద్దీన్,ఎండి అంకుష్ (ఉప్పరపల్లి)...ఈ ఎన్నిక కేసముద్రం మండల గౌరవ సలహాదారులు ఎండి ఆయుబ్ ఖాన్ షేక్ రషీద్ షేక్ అమీర్ షేక్ మహబూబ్ షేక్ హాశం ఎండి షబ్బీర్ ఎండి రఫీ ఖాన్ ఎండి నవాజ్ ఎండి నయీమ్ షేక్ ముజ్జు వీరి సమక్షంలో ఎన్నిక జరిగింది.

# కోటగుళ్ళు దేవాలయానికి వెండి నందుల బహూకరణ



గణపురం ఏప్రిల్ 27 తరంగాలు: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ఓసి త్రీ లో సింగరేణి ఉద్యోగి గా పనిచేస్తున్న పున్నబోయిన కుమారస్వామి, లావణ్య, వేల్పుల గట్టయ్య లక్ష్మి, ఆదిత్య, ప్రణవి, దంపతులు ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వెండి నందులను బహూకరించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి వెండి నందులను బహూకరించిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# సంవత్సరీకానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



గణపురం ఏప్రిల్ 27 తరంగాలు: మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లిఖార్జున్ గౌడ్ సతీమణి లీల గత సంవత్సరం మృతిచెందగా ఆదివారం రోజున సంవత్సరీకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గణపురం మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, దోమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో ఘనంగా బి.ఆర్.ఎస్ రజతోత్సవ వేడుకలు

## జెండా ఎగురవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్



గణపురం ఏప్రిల్ 27 తరంగాలు: బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఆవిర్భావ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్‌లి మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో పార్టీ జెండాను ఎగరవేశారులి ఈ సందర్భంగా చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధూకర్ మాట్లాడుతూ గులాబీ జెండాతెలంగాణ ప్రజలకు అండ అని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కారు చీకట్లో నరకం అనుభవిస్తున్న ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళ లోకానికి పాతి పెట్టడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యంమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాందాస్.రాజు మాజీ ప్రజాప్రతినిధులు దాసరి.రవీందర్ ఎండి.రజియా, కళ్లెపూ.రవీందర్ దాసరి.సంపత్ పిన్నింటి.శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమ నాయకులు కోల.రవీందర్ గౌడ్ పొన్నం.రమేష్ దొగ్గేల.సుధాకర్ దొగ్గేల.దేవేందర్ పార్టీ నాయకులులి బొప్పనపల్లి.రాజయ్య, చెన్నూరి.రమేష్, శ్రీనివాసరావు, ఆటో లంబడి.శీను, అల్లూరి.కుమార్, ముల్కనూరి.యాదగిరి, కేటీఆర్ యువసేన నాయకులు పిన్నింటి.మణిదీప్ రావు యువజన నాయకులులి గౌడ శ్రీను, దుప్పటి.ప్రవీణ్, చెన్నూరి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రజితోత్సవ సభకు బయలుదేరిన నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ ఛలో వరంగల్ సభకు చెల్పూర్ 3వ వార్డు గ్రామ మహిళలు ప్రజలు కార్యకర్తలు పార్టీ నాయకులు చెల్పూర్ మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధుకర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూరి.రమేష్, బామర్లపల్లి.కుమార్,ఆర్ల.శంకర్,వులిరావు.సమ్మయ్య, చెన్నూరి.వెంకటరమణ, కూరాకుల.ప్రశాంత్ నర్సయ్య, రాజు, రాజయ్య, రవిచంద్ర, సురేష్, శ్రీకాంత్ భరత్ రాజు తదితరుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు .

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ మండల నాయకులు



కేసముద్రం,ఏప్రిల్ 27, (తరంగాలు) కేసముద్రం ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నరసింహా రెడ్డి ఇంటి అవసరాలలో ఏర్పాటు చేసిన టీవీలో మన్ కీ బాత్ కార్యక్రమ కన్వీనర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, మల్యాల రాములు, కొనకటి రవీందర్, బొల్లోజు వీరన్న, చెలగొల వెంకటేష్, జాటోత్ రమేష్, జూలకంటి తిరుపతి రెడ్డితదితర నాయకులతో కలిసి వీక్షించారు.కార్యక్రమ అనంతరం మండల అధ్యాల్యుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్ కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సాను భూతి తెలి పారు. దేశవ్యాప్తంగా ఉన్న కో పాన్ని ప్రస్తావిస్తూ, దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇచ్చారు అని అన్నారు.గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరిరం గన్ను, భారతీయ యువత ప్రతిభను, ఆధునిక విద్య, అంతరిక్ష శాస్త్రం, విద్యకు ఆయన చేసిన కృషిని, భారతీయ అంతరిక్ష శాస్త్రం తీసుకువచ్చిన కొత్త పరిశోధనలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి చెట్లను నాటాలని 'ఏక్ పెడ్ – మా కే నామ్' ఒక నినాదం ఇచ్చారు అని ఉప్పునూతల రమేష్ తెలిపారు.

# వరంగల్ సభకు తరలిన బి ఆర్ ఎస్ దండు

## బైలెల్లిన బీఆర్ఎస్ కేసముద్రం మండల ముఖ్య నాయకులు



కేసముద్రం, ఏప్రిల్ 27, (తరంగాలు)చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి కార్యకర్తలు తండోపతండలుగా తరలి వెళ్లడం జరుగుతుందని బీఆర్ఎస్ కేసముద్రం మండల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్, అన్నారు. ఆదివారం మహబూబాబాద్ నియోజకవర్గం కేసముద్రం మండల కేంద్రంలో 25 వ రజతోత్సవం సందర్భం గా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎల్కతుర్తి బయలుదేరే ముందు జెండా ఊపి బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ బీఆర్ఎస్ 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఎల్కతుర్తి బహిరంగ సభకు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్చా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూ స్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఆ హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో , బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ యనమల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య, సంకపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాసాడి శ్రీను, పందుల సంజీవ, కముటం శ్రీరంగం, మేకల సురేష్, గజగోని వీరన్న, తోట జగదీష్, మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు జిల్లెలరాములు మాజీ సర్పంచ్. కల్వకుర్తి



ఏప్రిల్ 27. తరంగాలు ప్రతినిధి జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం దగ్గర జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతన్నలు దళారులను నమ్మి మోసపోవద్దు ,అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని జిల్లెల్ల రాములు మాజీ సర్పంచ్ అన్నారు.ఆదివారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లెల్ల రాములు మాజీ సర్పంచ్ ప్రారంభించారు.ఆరుగాలం కష్టించిపండించిన వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా రైతులు నష్టపోతున్నందున ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సహకాన్ని అందిం చడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో సాగుకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి.మాజీ కోఆప్షన్ నెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎముక రవి, కుమ్మరి బాలకృష్ణ, తాడం పుల్లయ్య, శ్రీహరి, కుమ్మరి సాయిబాబు, కృష్ణారెడ్డి, డొక్కు బాలరాజు, దార పాండ్ , చిక్కొండ మల్లయ్య, పి .శ్రీశైలం, టి. నరసింహ, డొక్కు శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి...

సంగెం ఏప్రిల్ 27( తరంగాలు )

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రైతును రాజును చేయాలని ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున సంగెం మండలం లోని చింతలపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) (ఐకెపి) వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వం రైతులకు లక్ష రూ.500 బోనస్ వచ్చినా రైతులు సంతోషం వ్యక్తం చేశారు,ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాని దేనన్నారు. సన్న బియ్యంతో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు రాజ్ కుమార్,ఎంపీడీవో రవీందర్,ఏవో యాకయ్య,ఏపీఎం కిషన్,ఏఈఓ కార్తీక్,కార్యదర్శి రాజకుమార్,సీసీ సురేశ్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల రవి, మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్,మాజీ ఉపసర్పంచ్ బండి రాధిక, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి,న రహరి,జనగాం రమేష్, మెట్టుపల్లి రమేష్,మంజుల ,లక్ష్మి, కవిత,అను రాధ,కు మారస్వామి, ఏలీయా, మహిళలు, రైతులు, అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ముత్యం వెంకన్న కుటుంబానికి గోపా జిల్లా నాయకుల పరామర్శ



కేసముద్రం,ఏప్రిల్ 27, (తరంగాలు)మహబూబాబాద్ జిల్లా గోపా-జిల్లా గౌరవ అధ్యక్షులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి ముత్యం బిక్షం గౌడ్ ఇటీవల మరణించగా కే జి ఎస్ కె జిల్లా జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్,సమ్మెట వెంకన్న గౌడ్ గౌడ సంఘాల కన్వీనర్, మోడెం వెంకటేశ్వర్లు, కేజీ కేఎస్ మండల కార్యదర్శి,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాములు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బిక్షం గౌడ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు..

# చెప్పుల వ్యాపారి లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు

**అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి**

**1 క్వింటా బియ్యం అందజేతబి**

**నిరుపేదలకు అండగా నిలుస్తున్న సమ్మి గౌడ్ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్**



కేసముద్రం, ఏప్రిల్ 27, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మీనారాయణ(గౌతమి ఫుట్ వేర్) ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే స్పందించి ఆదివారం లక్ష్మీనారాయణ దశదిన కర్మకు హాజరై లక్ష్మీనారాయణ కుమారుడు సాగర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికీ 1క్వింటా బియ్యాన్ని అందజేసి, వారికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి అన్ని విధాలుగా సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మనోధైర్యాన్ని కల్పించారు.నిరు పేదలకు అండగా నిలబడి సహాయాన్ని అంద జేయడమే కాకుండా వారి సమస్యలను తీర్చడానికి తన వంతుగా అందిస్తున్న సహాయాన్ని అక్కడి ప్రజలు అభినందించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ సమ్మయ్య, చంద్రగిరి సత్యనారాయణ, బెదరకోట శ్యామ్,చంద్రగిరి వంశీకృష్ణ,సుమన్, మడిపెద్ది వెంకటేష్, సుశీల్ వర్మ ,సమత, గౌతమి, సౌజన్య,వినీత్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం




జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 27,(తరంగాలు): ఆకలితో ఉన్నవారికి కడుపు నింపినట్లయితే సమాజం బాగుటుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ పేర్కొన్నారు.జఫర్ గడ్ మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సోమేశ్వర్, అశోక్, శ్రవణ్ కుమార్, రమేష్, నాగరాజు, సీతారాములు, చల్మయ్య, హరి శంకర్,మురళి,సుధీర్, చిన్న భద్రయ్య. రమేష్, ప్రశాంత్, సతీష్, కృష్ణ, పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆద్వర్యంలో అమావాస్య బోజన ప్రసాద వితరణ







కల్వకుర్తి.ఏప్రిల్ 27. తరంగాలు ప్రతినిధి .కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్య మహా సభ పట్టణ మండల సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ కొబ్బరి కాయ కొట్టి వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి పూజలు నిర్వహించి అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన తోపాటు పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి నెల దాతల సహకారంతో ప్రతి అమావాస్య రోజున బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాతల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ లాంటి సేవా కార్యక్రమాలు ఆర్యవైశ్యుల అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సూమరు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చెయ్యడం జరిగింది అమావాస్య టీం సభ్యులు గార్లపాటి శ్రీనివాసులు,సంబు ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్, కిరణం అసోసియేషన్ పట్టణ, మండల సంఘం, వాసవి క్లబ్ ఆవోప, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 2003 - 2005 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..



పాలేరు ఆర్సీ, 27ఏప్రిల్ (తరంగాలు): కూసుమంచి. ఆనందం .. ఆప్యాయత.. గత జ్ఞాపకాలు.. చిన్నపాటి భావోద్వేగం ..వీటన్నింటికీ వేదికగా మారింది 2003 - 2005 ఇంటర్మీడియట్ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం.. కూసుమంచి మండల కేంద్రంలోనీ జేవీఆర్ కళాశాలలో 2003 - 2005 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తరువాత అందరూ ఆదివారం మండలంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ లో ఒక చోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు . సరదాగా ఆటపాటలతో కాలక్షేపం చేసిన అనంతరం అందరూ కలిసి మంచి బోజనాలు చేసి , చివరిగా గ్రూప్ గా ఫొటోస్ తీసుకున్నారు.. తమకు చదువు చెప్పిన లెక్చరర్స్ నీ ఘనంగా సన్మానించారు.. ఆత్మీయ సమ్మేళనంలో తమ తమ భావాలను పంచుకొని భావద్వేగానికి లోనయ్యారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య (కెమిస్ట్రీ ) రామకృష్ణారెడ్డి (ఫిజిక్స్) ,వీరభద్రం ,వసుపతి ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

# అడ్డంకులు సృష్టించినా అంచనాలకు మించి జనం

హైదరాబాద్, ఏప్రిల్ 27 సునామీ అంటే ఎట్ల ఉంటదో మనం సముద్రంలో చూశాం.. కానీ, ఇప్పుడు జనసునామీ ఎట్ల ఉంటదో ఎల్కతుర్తిలో చూశాం. చీమలదండులా కదిలిన గులాబీ సైనికులు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనజాతరలా కదిలివచ్చారు. కేసీఆర్ సభలంటేనే ఆషామాషీ కాదు.. పార్టీ రజతోత్సవ వేళ%శా% దీంతోపాటు ఏడాది తర్వాత తమ నాయకుడు బహిరంగ సభకు వస్తారంటే గులాబీ కార్యకర్తలు, తెలంగాణవాదుల్లో ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సభలు నిర్వహించడంలో దేశ రాజకీయ చరిత్రలో మరో రికార్డును కేసీఆర్ సృష్టించారు. ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన సభ అత్యధిక ప్రజలు హాజరైన రాజకీయ సభగా రికార్డులకెక్కనుంది. గతంలో 2010లో వరంగల్‌లో నిర్వహించిన సభ కంటే ఈసారి ఎక్కువమంది హాజరైనట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

%ూణఎజు=౯ూజువీజుచీ
ుఎష్ట్ర ర్శీఎని జఱఎవశీ 3 5ఖీవఎ25ుఎష్ట్ర ర్శీఎని జఱఎవశీ 3 5ఖీవఎ25

%రాష్ట్రం నలువైపుల నుంచి పోటెత్తిన జనంతో హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట వైపు ఉన్న రహదారులన్నీ ట్రాఫిక్‌జాంతో కిక్కిరిసిపోయాయి. లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కొని ఇక చేసేది లేక మొబైల్ ఫోన్లలోనే యూట్యూబ్, ఫేస్‌బుక్‌లలో తమ అభిమాన నేత ప్రసంగాన్ని చూడటం రోడ్ల పక్కన కనిపించింది. మధ్యాహ్నం ఒంటిగంటకే సభా వేదిక ముందువేసిన కుర్చీలన్నీ నిండిపోయాయి. ఇక మూడున్నరలోపే పార్కింగ్ ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రజలు భారీగా వచ్చేయడంతో వేదిక నిర్వాహకులు కేసీఆర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో కేసీఆర్ కూడా తొలుత అనుకున్న సమయానికి ముందే బయల్దేరి సభకు వచ్చారు. వచ్చిన తర్వాత కొంత సేపు సభకు వచ్చిన ముఖ్యులతో భేటీ అయ్యారు. ఇంకా జనం ట్రాఫిక్‌లోనే చిక్కుకున్నారని వేదికపై నుంచి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రకటించారు. వేదిక వద్దకు వారు చేరుకోవడానికి సహకరించాలని పోలీసులను, వలంటీర్లను కోరారు.

జనసంద్రమే..

కేసీఆర్ వేదిక వద్దకు వచ్చే సమయానికే సభాస్థలి నిండిపోయింది. కేసీఆర్ రావడం చూసి ఒక్కసారిగా కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కిలోమీటర్ల దూరంలో ఉన్నవారు కూడా పరిగెత్తుకొని వచ్చారు. కేసీఆర్ ప్రసంగం మొదలుపెట్టే సమయానికి 1300 ఎకరాల సభాస్థలం కాలుపెట్టే సందులేకుండా జనంతో నిండిపోయింది. సభ ముగిసిన తర్వాత వేదిక వద్ద నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్యనేతలు బయటకు వచ్చేందుకు గంటలకొద్ది సమయం పట్టింది. సభకు వచ్చిన వారు ప్రాంగణం నుంచి బయటకు వెళ్లేందుకు అర్ధరాత్రి వరకు గంటల సమయం వేచిఉండాల్సి



వచ్చింది.

ఎన్నికలు లేవు.. ఉద్యమ సమయం కాదు..

సాధారణంగా ఎన్నికలప్పుడు సభలు పెట్టడం రాజకీయ పార్టీలకు రివాజు. ఆ సభలకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తుంటారు. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేవు. పైగా నడివేసవి. ఎండలు 40 డిగ్రీలను తాకుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలే కాకుండా ఇంత మంది జనం స్వచ్ఛందంగా కదిలిరావడం కేసీఆర్‌పై ఉన్న క్రేజ్‌కు, బీఆర్ఎస్ పార్టీపై ఉన్న అభిమానానికి నిదర్శనం. ఎన్నికలప్పుడు పార్టీ కార్యకర్తలను సమీకరించి సమావేశాలు పెడుతుంటారు. కానీ, ఈ సభకు ప్రజలు స్వచ్ఛందంగా కదిలివచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పట్ల ఉన్న నిబద్ధత, ఆకర్షణ, సంఘీభావం తెలపాలన్న లక్ష్యంతో ప్రజలు ఎక్కడ సభలు పెట్టినా వచ్చేవారు. కానీ, ఇది ఉద్యమ సందర్భం కూడా కాదు. అయినా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు.